17 నుంచి ఖరీఫ్ విత్తనాల పంపిణీ

- రైతు భరోసా కేంద్రాల ద్వారా క్షేత్రస్థాయిలో పంపిణీకి ఏర్పాట్లు
- సబ్సిడీపై 7.12 లక్షల క్వింటాళ్ల విత్తనాలు

అమరావతి, ఆంధ్రప్రభ: ఖరీఫ్ సాగు కోసం ఈనెల 17 నుంచి విత్తనాలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేసింది. ఈ మేరకు జిల్లా, మండల, గ్రామీణ ప్రాంతాల్లోని స్టాక్ పాయింట్లలో నిల్వలను సిద్ధం చేస్తోంది. విత్తనాలను రైతు భరోసా కేంద్రాలకు చేర్చి అక్కడ నుంచి నేరుగా రైతులకు సబ్సిడీపై అందచేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పంటలకు సంబంధించి 7.12 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10,778 రైతు భరోసా కేంద్రాల ద్వారా క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలు అందచేయనున్నారు. వ్యవసాయపనులకు కర్ఫ్యూ నుంచి మినహాయింపు ఉండటంతో ఆర్బీకేల నుంచి ఏ సమయంలోనైనా విత్తనాలను తీసుకెళ్లే వెసులుబాటు కల్పించారు. విత్తనాల నమూనాలను ల్యాబరేటరీల్లో పరీక్షించి సర్టిఫై చేసిన తరువాతనే ఆర్బీకేలకు తరలించనున్నారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఈ విధానం అవలంబిస్తున్నారు. ఖరీఫ్ సాగు విస్తీర్ణం ఈ ఏడాది 92 లక్షల ఎకరాలు ఉంటుందని అంచనా. ఖరీఫ్ సాగు విస్తీర్ణంలో వరిది అగ్రస్థానం కాగా...వేరుశెనగను కూడా భారీగా సాగు చేస్తున్నారు.

సీమలో వేరుశెనగ విత్తనాలు పంపిణీ

రాయలసీమ జిల్లాల్లో వేరుశెన విత్తనాల పంపిణీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. క్వింటా వేరుశెనగ విత్తనాలపై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ ఏడాది క్వింటా విత్తనాల ధరను రూ 8680గా నిర్ణయించగా..40 శాతం సబ్సిడీతో రైతులకు కేవలం రూ 5208 లకే విక్రయించనున్నారు. అర ఎకరా విస్తీర్ణం ఉన్న రైతులకు ఒక బస్తా, ఎకరా విస్తీర్ణం ఉన్న రైతులకు రెండు బస్తాలు, ఎకరాకన్నా ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు గరిష్టంగా మూడు బస్తాల విత్తనాలను సబ్సిడీపై అందించనున్నారు. 30 కిలోల విత్తనాలుండే ఒక్కొక్క బస్తా ధర రూ 2604లు ఉండగా..రైతుకు రూ 1042లను ప్రభుత్వం సబ్సిడీ అందించి రూ 1562కే విక్రయించనున్నారు. వేరుశెనగతో పాటు వరి, కందులు, పెసలు, మినుములు, పిల్లిపెసర, ధనియాలు, రాగి, కొర్ర, ఊదలు, అరిక, సామలు, అండు కొర్రలు సాగుకు రైతులు సన్నద్ధం కావటంతో అవసరమైన అన్ని రకాల విత్తనాలను సేకరించే పనిలో వ్యవసాయశాఖ, ఏపీ సీడ్స్ నిమగ్నమైంది. ఇప్పటికే ఉన్న నిల్వలను పంపిణీ కోసం రైతు భరోసా కేంద్రాలకు తరలించనున్నారు.

ఉపాధి కోసం 27 కోట్ల పనిదినాలు

- గ్రామాల్లో పేదలకు పనులు
- కోవిడ్ వేళ అండగా ప్రభుత్వం
- టన్ను ఇసుక రూ.475 విక్రయం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి, ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.ఎన్.ఆర్.జి.ఎస్) కింద రాష్ట్రానికి కేటాయించిన 20 కోట్ల పనిదినాలను అధిగమించి పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఉపాధిహామీ, ఇసుక పాలసీ, వైయస్ఆర్ జలకళ, వైయస్ఆర్ జల్‌జీవన్ మిషన్‌పై జిల్లాల జేసీలు, డీఆర్‌డీఏ పీడీలు, మైనింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం కేటాయించిన పనిదినాలకు అదనంగా మరో 7 కోట్లు.. మొత్తం 27 కోట్ల పనిదినాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ఈ ఏడాది జూన్ 21 నాటికి ప్రతి జిల్లాలో కోటి పనిదినాలు కల్పించాలన్నారు. ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీలకు రూ 4900 కోట్లను వేతనాలుగా చెల్లించినట్టు తెలిపారు. కొవిడ్ సంక్షోభంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం వల్ల ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఉపాధి హామీ కింద రాష్ట్ర వ్యాప్తంగా 10,929 గ్రామసచివాలయ భవనాల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా ఇప్పటివరకు 5961 భవనాలను పూర్తి చేయగలిగామని తెలిపారు. రూ.474.98 కోట్లతో నిర్మిస్తున్న 2934 రైతు భరోసా కేంద్రాల భవనాల పనులను కూడా సత్వరం పూర్తి చేయాలన్నారు. వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ పనుల్లోనూ వేగం పెంచాలన్నారు.

వైయస్ఆర్ జలకళ కింద బోర్ల డ్రిల్లింగ్

డాక్టర్ వైఎస్ఆర్ జలకళ పథకం కింద సన్న, చిన్నకారు రైతుల పొలాల్లో చేపట్టిన బోర్ డ్రిల్లింగ్ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. బోర్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుంచి 1,60,974 దరఖాస్తులు రాగా, వాటిలో 21,659 గ్రౌండ్ వాటర్ సర్వే పూర్తి చేసుకున్నాయని తెలిపారు.

ఈనెల 17 నుంచి ఇసుక తవ్వకాలు

రాష్ట్రంలోని అన్ని రీచుల్లో జెపి సంస్థ ఈనెల 17 సోమవారం నుంచి ఇసుక తవ్వకాలు, అమ్మకాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని ఈ సమావేశంలో పాల్గొన్న మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ (డిఎంజి) వి.జి వెంకటరెడ్డి మంత్రికి వివరించారు. ఈ మేరకు రాష్ట్రంలో ప్రైవేటు వ్యక్తులకు పట్టాభూముల్లో ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 18 లక్షల టన్నుల ఇసుకను వర్షాకాలం కోసం రిజర్వు స్టాక్ ను సిద్ధంగా ఉంచామని తెలిపారు. రిజర్వు స్టాక్‌ను 30 లక్షల టన్నుల వరకు పెంచాలని ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి ఆదేశించారు. టన్ను ఇసుక ను రూ.475 చొప్పున వినియోగదారులకు అందచేయనున్నట్టు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, పిఆర్ కమిషనర్ ఎం.గిరిజాశంకర్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ (డిఎంజి) విజి వెంకటరెడ్డి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ డైరెక్టర్ చిన్నతాతయ్య, వాటర్‌షెడ్ డైరెక్టర్ వెంకటరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి కృష్ణారెడ్డి, పిఆర్ చీఫ్ ఇంజనీర్ రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు కడితేనే లింక్

- సుప్రీం మార్గదర్శకాలు బేఖాతరు
- పరీక్షలపేరుతో ప్రవేట్ విద్యాసంస్థల ఒత్తిడి
- సహించబోం: కమిషన్

అమరావతి, ఆంధ్రప్రభ: కరోనా వైరస్ ప్రపంచాన్ని వణికిస్తుంటే.. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం కాసుల కోసం వేట సాగిస్తున్నాయి. వైరస్ ఉధృతి దృష్ట్యా రాష్ట్రంలో విద్యాసంస్థలన్నింటికీ ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గతేడాది లాక్‌డౌన్ సమయంలో నిర్వహించిన విధంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నాయి. అయితే ఫీజు బకాయిలు ఉన్న వారికి మాత్రం ఆన్లైన్ లింక్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయి. పాత బకాయిలన్నీ చెల్లిస్తేనే విద్యార్థులకు ఆన్లైన్ పాఠాలకు హాజరు కానిస్తామని, లేదంటే వారు విద్యా సంవత్సరం నష్టపోతారంటూ హెచ్చరిస్తున్నాయి. ఒక వైపు కరోనా కారణంగా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న వారు ప్రైవేట్ విద్యాసంస్థల దాష్టీకంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇదిలా ఉంటే.. గతేడాది పదో తరగతి పరీక్షలు రద్దు చేసి, అందరినీ పాస్ చేసిన ప్రభుత్వం ఈ ఏడాది మాత్రం వైరస్ ఉధృతి తగ్గిన తర్వాత పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించడంతో.. ఆ నిర్ణయాన్ని సాకుగా చూపిస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలు మరింత ఒత్తిడి తెస్తున్నాయి. ఫీజు బకాయిలతోపాటు ఆన్లైన్ క్లాసులకు అదనంగా రుసుము చెల్లిస్తేనే పరీక్షలకు హాజరు కానిస్తామంటూ బెదిరిస్తున్నాయి. దీంతో

విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు.

సుప్రీం ఏం చెప్పిందంటే...

కోవిడ్ కారణంగా దేశవ్యాప్తంగా తీవ్ర సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో విద్యాసంస్థలు ఫీజుల విషయంలో వెసులుబాటు కల్పించాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. లాక్‌డౌన్, కర్ఫ్యూ కారణంగా విద్యాసంస్థలు మూతబడటంతో ఆ సమయంలో రవాణా, స్టేషనరీ, తరగతుల నిర్వహణ వంటివి ఉండబోవని, ఆ సమయానికి కూడా పూర్తి ఫీజులు చెల్లించాలనడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. అయితే రాష్ట్రంలో మాత్రం విద్యాసంస్థలు ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజులుం చేస్తున్నాయి. ప్రత్యక్ష బోధన జరగకపోయినా.. ఆన్లైన్‌లో సిలబస్ పూర్తి చేస్తున్నామని, కనుక విద్యార్థులు పూర్తి ఫీజు చెల్లించాల్సిందేనని పేర్కొంటున్నాయి. ఫీజు బకాయిలు చెల్లిస్తేనే ఆన్లైన్ క్లాసులకు సంబంధించిన లింక్‌ను విద్యార్థులకు ఇస్తామని స్పష్టం చేస్తున్నాయి.

కట్టుబడి ఉండాల్సిందే..

ఆన్లైన్ క్లాసులకు సంబంధించి సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలకు రాష్ట్రంలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలు కట్టుబడి ఉండాలని పాఠశాల విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఆర్. కాంతారావు స్పష్టం చేశారు. పలు విద్యాసంస్థలు ఫీజు బకాయిల పేరుతో విద్యార్థులకు ఆన్లైన్ లింక్ అందించడం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఆన్లైన్ క్లాసుల వల్ల విద్యాసంస్థలకు నిర్వహణ భారం తగ్గుతుందని, కోవిడ్ వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని విద్యాసంస్థలు ఫీజుల విషయంలో వెసులుబాటుతో వ్యవహరించాలని సుప్రీంకోర్టు కొద్దిరోజుల కిందట ఆదేశించిందని గుర్తు చేశారు. విద్యార్థులకు అందించని వసతులకు కూడా ఫీజులు వసూలు చేయడం లాభార్జనే అవుతుందని, అది మానుకోవాలని సుప్రీం సూచించిందన్నారు. గతేడాది లాక్‌డౌన్ కారణంగా చాలా కాలం స్కూళ్లు తెరవలేదని, దీని కారణంగా పెట్రోల్ డీజిల్, కరెంటు, నిర్వహణ ఖర్చు, నీటి ఛార్జీలు, స్టేషనరీ ఛార్జీలు వంటివి మిగిలిపోయాయని, వీటిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసిందని జస్టిస్ కాంతారావు పేర్కొన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఫీజు బకాయిలు ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో విద్యార్థులకు ఆన్లైన్ పాఠాలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఫీజు బకాయిలు ఉన్నంత మాత్రాన విద్యార్థులను విద్యకు దూరం చేయకూడదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఏవైనా విద్యా సంస్థలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఈ విషయంలో ఇబ్బంది పెడితే తల్లిదండ్రులు కమిషన్ దృష్టికి తీసుకురావచ్చని, తాము తక్షణమే చర్యలు తీసుకుంటామని జస్టిస్ కాంతారావు తెలిపారు.

పది పరీక్షలు రద్దు చేయండి

- విద్యార్థులందరినీ పాస్ చేయాలి
- సీఎం జగన్‌కు ఎమ్మెల్సీ లోకేష్ లేఖ

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలను రద్దు చేసి, విద్యార్థులందరినీ పాస్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఈ మేరకు సీఎంకు ఒక లేఖ రాశారు. మరో 3 వారాల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉన్నాయని, అయితే కోవిడ్ తీవ్రత మాత్రం ఏమాత్రం తగ్గలేదని లోకేష్ వివరించారు. ఈ పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులందరినీ పాస్ చేయాలని కోరారు. పొరుగున ఉన్న తెలంగాణ సహా దేశంలో మరో 12 రాష్ట్రాలు ఇప్పటికే పదో తరగతి పరీక్షల్ని రద్దు చేశాయని గుర్తు చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన పలు మార్లు నిర్వహించిన ఆన్లైన్ సమావేశాల్లో ఇదే అభిప్రాయం వ్యక్తమైందని తెలిపారు. విద్యార్థులు కోవిడ్ భయానికి తోడు పరీక్షల పట్ల ఎంత ఒత్తిడికి లోనవుతున్నారో తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. కోవిడ్ మహమ్మారి ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎప్పుడూ చూడని ప్రత్యేక పరిస్థితుల్ని మన భవిష్యత్తు తరం చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 5 వేల కరోనా యాక్టివ్ కేసులు ఉన్నప్పుడు గత ఏడాది పదో తరగతి పరీక్షలు రద్దు చేశారని, ఇప్పుడు ఏకంగా 2 లక్షలకు పైగా యాక్టివ్ కేసులున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది కేంద్రాల్లో 6.7 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవటం ఎంతో ప్రమాదకరమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరీక్షల నిర్వహణపై భయపడుతున్నారని, కనుక సమయాన్ని వృథా చేయొద్దని కోరారు. పరీక్షలు నిర్వహించవద్దనే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆలోచనలకు ప్రాధాన్యం ఇచ్చి పరీక్షల రద్దు నిర్ణయం ప్రకటించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు లోకేష్ లేఖలో విజ్ఞప్తి చేశారు.

మంత్రి వెల్లంపల్లికి పితృవియోగం

- సంతాపం తెలిపిన ప్రముఖులు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు తండ్రి సూర్యనారాయణ(80) గురువారం మృతి చెందారు. ఎరువుల వ్యాపారిగా విజయవాడ ప్రజలకు సుపరిచితులైన ఆయన అయ్యప్పస్వామికి అత్యంత భక్తులు. రాష్ట్రంలోని పలు ఆలయాల్లో నిర్మించిన పలు సత్రాలకు ఆయన ఆర్థిక సహకారం అందించారు. కృష్ణానది ఒడ్డున పున్నమిఘాట్ సమీపంలోని హిందూ శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతి సమాచారం తెలిసిన వెంటనే పలువురు ప్రముఖులు వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి వెల్లంపల్లికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన భౌతిక కాయం సందర్శించి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని), రాష్ట్ర బ్రాహ్మిణ కార్పొరేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ నగర మేయర్‌రాయన భాగ్యలక్ష్మి వైసీపీ, వివిధ రాజకీయ పార్టీల నేతలు, వాణిజ్య సంఘాల నేతలు ఉన్నారు.

గవర్నర్ సంతాపం

మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు తండ్రి సూర్యనారాయణ మృతిపట్ల రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరిన గవర్నర్, మంత్రికి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పొగాకు వేలం కేంద్రాల మూసివేత

- 24వ తేదీన పునఃప్రారంభం

గుంటూరు, ప్రభన్యూస్ బ్యూరో: రాష్ట్రంలో పొగాకు వేలంను తాత్కాలికంగా నిలిపివేశారు. కరోనా విపత్కర పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వేలం కేంద్రాలను ఈనెల 24 వ తేదీన పునః ప్రారంభించనున్నట్టు గుంటూరు లోని పొగాకు బోర్డు ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ ఏడాది పొగాకు ఉత్పత్తి 115 మిలియన్ కిలోల లక్ష్యంగా నిర్ణయించారు. అయితే ప్రస్తుత అంచనాల ప్రకారం మొత్తం 109.63 మిలియన్ కిలోలు పండినట్టు బోర్డు అంచనా వేసింది. ఈ ఏడాది నాణ్యమైన పొగాకును రైతులు పండించినట్టు బోర్డు వెల్లడించింది. రైతుల వద్ద నుంచి పొగాకు కొనుగోలు చేసేందుకు మార్చి 15 వ తేదీన వేలం ప్రక్రియను

ప్రారంభించారు. వివిధ వేలం కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుంచి ఇప్పటివరకు 27.16 మిలియన్ పొగాకును కొనుగోలు చేశారు. గత సంవత్సరం ఇదే సమయానికి కేవలం 7.39 మిలియన్ కిలోల పొగాకు మాత్రమే విక్రయమైంది. అంతేగాక ఈ సంవత్సరం పొగాకు రైతులకు మంచి ధర లభించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. గత సంవత్సరం పొగాకు రైతుకు సగటున కిలో కు 143.24 రూపాయలు ధర లభించింది. ఈ ఏడాది 18.56 రూపాయలు అదనంగా సగటున 161.80 రూపాయలు ధర లభించినట్టు బోర్డు అధికారులు వివరించారు.

కరోనా విపత్కర పరిస్థితులలోనూ రైతులకు పొగాకు బోర్డు సేవలు అందించిందని బోర్డు అధికారులు తెలిపారు. పొగాకు బోర్డు పరిధిలోని వేలంకేంద్రాలలో పాల్గొనే సిబ్బంది లో ఇప్పటివరకు 68 మంది కోవిడ్ బారిన పడటమే గాక ఒకరు మరణించినట్టు బోర్డు వెల్లడించింది. ఈ విధమైన పరిస్థితులను దృష్టిలో వుంచుకొని పొగాకు రైతులు, వ్యాపారులతో బోర్డు కార్యనిర్వహణాధికారి అద్దంకి శ్రీధర్ బాబు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.

కరోనా కేసుల కన్నా అక్రమ కేసులే ఎక్కువ

ప్రభుత్వంపై అచ్చెన్న విమర్శలు

అమరావతి, ఆంధ్రప్రభ: మంత్రి సీదిరి అప్పలరాజుపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన టీడీపీ నేతలు తెనాలి శ్రావణ్ కుమార్, కోవెలమూడి రవీంద్ర, ఇతర టీడీపీ నేతలపై కరోనా నిబంధనలు ఉల్లంగించారంటూ గుంటూరు పోలీసులు కేసు నమోదు చేయడం హాస్యాస్పదం, ఆక్షేపణీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. గురువారం ఒక ప్రకటనలో దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన వారిపైనేతప్పుడు కేసులు పెట్టి ప్రజలకు పోలీసులు ఏం సందేశమిస్తున్నారని ప్రశ్నించారు. ఇలా అయితే సామాన్య బాధితులు పోలీసు స్టేషన్‌కి రావాలంటేనే భయపడతారన్నారు. రాష్ట్రంలో నమోదవుతున్న కరోనా కేసులకంటే ప్రతిపక్ష నేతలపై నమోదవుతున్న అక్రమ కేసులే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

ఐదురోజుల పనిదినాల్ని కొనసాగించాలి

ప్రభుత్వాన్ని కోరిన ఏపిఎన్‌జీవో అసోసియేషన్

అమరావతి, ఆంధ్రప్రభ : హైదరాబాద్ నుంచి రాజధాని మార్పు సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసిన ఐదు రోజుల పని దినాల విధానాన్ని మరో ఏడాది పాటు కొనసాగించాలని ఏపిఎన్ జీవో అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఏపి ఎన్ జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బండి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ కు వినతి పత్రం సమర్పించారు. వారానికి ఐదు రోజుల పని సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ ఏడాది జూన్ 26తో ముగుస్తుంది.

తెలంగాణలో 31వరకు రెండో డోసే!

- వ్యాక్సిన్ లభ్యత ఆధారంగా యువతకు టీకా
- ప్రత్యేక పాలసీ రూపకల్పనలో ప్రభుత్వం
- కొవిడ్ బెడ్లకు కొరత లేదు
- రాష్ట్రంలో సెకండ్‌వేవ్ డౌన్‌ట్రెండ్ మొదలైంది
- తెలంగాణ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డా.జి.శ్రీనివాసరావు
- కొవిడ్ సోకిన వారందరికీ బ్లాక్‌ఫంగస్ సోకదు: డీఎంఈ డా.రమేష్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31 వరకు రెండోడోస్ వారికే టీకా ఇస్తామని రాష్ట్ర ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ జీ. శ్రీని వాసరావు స్పష్టం చేశారు. మంత్రి కేటీఆర్ నేతృత్వంలో జరి గిన కరోనా టాస్క్ ఫోర్స్ సమావేశంలో పలు కీలక నిర్ణ యాలు తీసుకున్నామన్నారు. వ్యాక్సిన్ లభ్యతను అను సరించి 18-44 సీఎస్ సోమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఒ క పాలసీని రూపొందిం చనుందన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. టీకాల కోసం, టె స్టుల కోసం ఎలాంటి ఆందోళన

చెందొద్దన్నారు. గత ఏడాది సెప్టెంబరు 3న ప్రభుత్వ ఆసుపత్రులు 42 ఉండగా... 110 , ప్రయివేటులో 194 ఉంటే 1051 కు అనుమతి ఇచ్చా మన్నారు. కోవిషీల్డ్ మొదటి, రెండోడోస్ గడు వును 12 నుంచి 16 వారాలకు గ్యాప్‌ను పెంచా రు. వ్యాక్సిన్, ఆక్సిజన్, రెమిడిసివిర్, టోస్లీ జుమాబ్ ఇంజక్షన్లు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. ఎక్కువ సంఖ్య లో వ్యాక్సిన్‌ను సమకూ ర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కంపెనీలతో మాట్లా డడమే కాకుండా గ్లోబల్ టెండర్లకు పోతోం దన్నారు.

కొవిడ్ సోకిన వారందరికీ బ్లాక్ ఫంగస్ రాదు...

రాష్ట్ర వైద్య, విద్య సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ... కోవిడ్ సోకిన వారందరికీ బ్లాక్ ఫంగస్ రాదన్నారు. గాంధీ ఆసుపత్రిలో కేవలం మూడు మాత్రమే బ్లాక్ ఫంగస్ కేసులున్నాయని చెప్పారు. అనవసరంగా ఆందోళన చెందొద్దన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా ప్రాణవాయువుకు కొరత లేదన్నారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తేనే మహమ్మారిపై విజయం సాధించొచ్చని స్పష్టం చేశారు.

కొవిడ్ బెడ్లకు కొరత లేదు

రాష్ట్ర ం లో ని ఆసుపత్రుల్లో కొవిడ్ పడకల కొరత లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5, 783 ఆక్సిజన్ పడ కలు, 17, 267 ఐసీయూ పడకలు ఖాళీగా ఉన్నాయని చెప్పా రు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కరోనా ఔషధాలకు కూడా ఎలా ంటి కొరత లేదని తేల్చిచెప్పారు. ప్రయివేటు ఆసుప త్రులు ఆక్సిజన్‌ను సక్రమంగా వినియోగించాలన్నారు.రెమిడిసివిర్‌కు కూడా ప్రత్యామ్నాయ ఔషధాలు ఉన్నాయన్నారు.

సెకండ్‌వేవ్ డౌన్ ట్రెండ్ మొదలైంది రాబోయే వారాల్లో మరింత తగ్గుముఖం

కరోనా కట్టడికి ప్రభుత్వం విధించిన నైట్ కర్ఫ్యూ, లాక్‌డౌన్‌తో సత్ఫలితాలు కనిపిస్తున్నాయని తెలి పారు. ప్రభుత్వ కరోనా కట్టడి చర్యలు, ప్రజల జాగ్రత్తలతో రాష్ట్రంలో కరోనా కేసులు తగ్గు ముఖం పట్టాయన్నారు. సెకండ్‌వేవ్



డౌన్ ట్రెండ్ ప్రారంభమైందన్నారు. తెలం గాణలో కరోనా పాజిటివిటీ రేటుతో పాటు మరణాల సంఖ్య క్ర మంగా తగ్గు తోందన్నారు. ప్రభుత్వ చర్యలు, ప్రజలు తీసుకుం టున్న జాగ్రత్తలతో తెలం గా ణలో కరోనా సెకం డ్ వేవ్ తగ్గు ము ఖం పడుతోం ద న్నారు. రాబోయే కొ ద్ది వా రాల్లో ఇంకా మరింత తగ్గుముఖం పడుతుందన్నారు. ఆసుపత్రుల్లో కరోనా రోగుల అడ్మి షన్లు కూడా తగ్గా యన్నారు. ఉద యం ను ంచి సా య ం త్రం వర కు రాష్ట్ర వ్యా ప్తంగా మొత్తం 71 వేల కు పైగా కరో నా నిర్ధా రణా పరీక్షలు నిర్వహించామని చెప్పారు.

తండ్రీకొడుకుల గారడీలు పక్కన పెట్టండి

- ట్విట్టర్‌లో కేసీఆర్‌పై షర్మిల విమర్శలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ట్విట్టర్ వేదికగా సీఎం కేసీఆర్‌పై వైఎస్ షర్మిల మరోమారు విమర్శలు చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లు, కేసీఆర్ కళ్లు, చెవులు మూసుకొని పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. చిన్న సారు కేటీఆర్‌కు కరోనా కష్టాలు అసలే కనపడవు అంటూ చురకలంటించారు. రెమ్‌డెసివిర్ కోసం జనం చాంతాడంత క్యూలు కడుతున్నారని, అయినా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదని, 3500 ఇంజక్షన్ 40 వేలకు కొంటున్నామని జనం మొత్తుకుంటున్నా, ప్రభుత్వానికి వినిపించడం లేదని మండిపడ్డారు. ఆక్సిజన్ లేక కరోనా రోగులు చస్తుంటే తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. తండ్రీ కొడుకులు తమ గారడి మాటలను పక్కన పెట్టి, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని అన్నారు.

NELCAST LIMITED
CIN : L27109AP1982PLC003518
Regd. Office: 34, Industrial Estate, Gudur - 524 101. Tel : 08624 - 251266.
Fax : 08624 - 252066. Website : www.nelcast.com Email: nelcast@nelcast.com

NOTICE TO SHAREHOLDERS

Notice is hereby given pursuant to the provisions of Section 124 of the Companies Act, 2013, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016, as amended ("Rules"), the Company is required to transfer all equity shares in respect of which the dividend has not been paid or claimed for 7 consecutive years or more and also the Unclaimed IPO Shares to Investor Education and Protection Fund (IEPF) Account established by the Central Government.

In terms of the aforesaid Rules, the Company has communicated individually to the concerned shareholders to the registered address, whose shares are liable to be transferred to IEPF Account under the said Rules for taking appropriate action(s).

The Company has uploaded full details of such shareholders and shares due for transfer to IEPF Account on its website at www.nelcast.com placed under Investors Information. The shareholders may note that such shares transferred to IEPF can be claimed back from IEPF Authority after following the procedures prescribed in the Rules.

In case the Company does not receive any communication from the concerned shareholders by 5th August 2021 or such other date as may be extended, the Company shall, with a view to complying with the requirements set out in the Rules, transfer the shares to the IEPF Account as per procedure stipulated in the Rules.

In case the shareholders have any queries on the subject matter and the Rules, they may contact the Company's Share Transfer Agent viz. M/s.Big Share Services Private Limited (Unit: Nelcast Limited) 1st Floor, Bharat Tin Works Building, Opp. Vasant Oasis, Makwana Road, Marol, Andheri (East), Mumbai - 400059 Tel: +91-22-62638200, Fax: +91-22-62638299 Email: investor@bigshareonline.com Website: www.bigshareonline.com.

For NELCAST LTD.

Place : Gudur
Date : 13th May, 2021

(S.K. SIVAKUMAR)
Company Secretary